రాజ్యసభ సభ్యునిగా ఎంపికైన అనిల్‌కుమార్ యాదవ్‌ను మంగళవారం ముషీరాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నేత అమరం వినోద్ కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

– ముషీరాబాద్, ఫిబ్రవరి 20

అనిల్‌కుమార్‌యాదవ్‌కు అభినందనలు

రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన మందడి అనిల్‌కుమార్‌యాదవ్‌ను గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. పార్టీలు వేరైనా కుటుంబ పరంగా కలిసి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బజ్జు పహిల్వాన్, రూప వస్తాద్, రాజు, కిరణ్, శ్రీనివాస్, మహ్మద్ అహ్మద్, మహ్మద్ సలీం, మహ్మద్‌గౌస్, అక్బర్‌అలీ, షరీఫ్, రాజు తదితరులు పాల్గొన్నారు. – అబిడ్స్, ఫిబ్రవరి 20

శాశ్వత ప్రాతిపదికన నాలా ప్రహరీ

దీన్‌దయాళ్‌నగర్‌లో కూలిన నాలాను పరిశీలించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్

● ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, ఫిబ్రవరి 20: అడిక్‌మెట్ డివిజన్ దీన్‌దయాళ్‌నగర్ బస్తీకి వరద సమస్య తలెత్తకుండా నాలా ప్రహరీ నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టనున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. ఇటీవల నాలా ప్రహరీ కూలిన ప్రాంతాన్ని ఎమ్మెల్యే జీహెచ్ఎంసీ అధికారులతో మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దీన్‌దయాళ్‌నగర్‌కు వరద సమస్య తలెత్తకుండా శాశ్వత ప్రాతిపాదికన ప్రహరీని నిర్మిస్తామని, ఇందుకోసం వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా శిథిలావస్థలో స్థానిక గృహ నిర్మాణ సముదాయానికి మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ సన్నీ, వర్కు ఇన్‌స్పెక్టర్ శివ, బీఆర్ఎస్ నేతలు ముఠా జయసింహ, కె.సురేందర్, రవియాదవ్, మహ్మద్ ఖదీర్, జాహంగీర్, సయ్యద్ అస్లాం, ప్రేమ్‌కుమార్, అబ్బు, గురుదీప్, హమ్మద్, మామిడి శ్రీనివాస్, హరీశ్, రింకుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలి

ధర్నా నిర్వహిస్తున్న ఆదివాసీలు

కవాడిగూడ, ఫిబ్రవరి 20: ఏండ్ల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి కొడప నగేశ్, ధర్నా కార్యక్రమ అధ్యక్షుడు గణేశ్, తుడుం దెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు సాగబోయిన పాపారావులు అన్నారు. ఈ మేరకు మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తుడుం దెబ్బతోపాటు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కొమరంభీం కాలనీలో ఆదివాసీలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ఇంటి స్థలాలకు పట్టాలు మంజూరు చేసి, నీళ్లు, కరెంట్ కల్పించాలని డిమాండ్ చేస్తూ మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మావల మండలం బట్టిసావర్‌గాం శివారులో సర్వేనంబర్ 72/22, 72/23లో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని ఉన్న 2,043 మంది ఆదివాసీలకు జీఓ నంబర్ 58 ప్రకారం ఇంటి స్థలాలకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి పెందుర్ జలపతి, నాయకులు పుర్క బాబురావు, సోయం జంగు, రేణుక, వెట్టి మనోజ్, పుష్ప విరాణి, తానాజీ, కుమ్రం జంగు, మనోకర్, ప్రభాకర్, తిరుపతి, భాస్కర్, గణేశ్, కేశవ్ పాల్గొన్నారు.

అన్నదానం

మారుమూల ప్రాంతాల నుంచి ప్రభుత్వ దవాఖానలకు వచ్చే రోగి సహాయకులకు అన్నదానం చేస్తున్నట్లు టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్టు వ్యవస్థాపకుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ అన్నారు. ఈ మేరకు మంగళవారం అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఎంఎన్‌జే క్యాన్సర్ దవాఖాన ఆవరణలో పేద రోగి సహాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘం నాయకులు పర్వతాలు, అసోసియేట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కురాడి శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు. – సుల్తాన్‌బజార్

విద్య, విజ్ఞానానికి వయసుతో సంబంధం లేదు

● అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కె.సీతారామారావు

డిగ్రీ, డిప్లొమా పూర్తి చేసిన వారికి పట్టాలను అందజేసిన ఆచార్య కె.సీతారామారావు, డాక్టర్ బి. రాజగోపాల్

తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 20 : ఆధునిక సాంకేతిక విద్యావిధానాన్ని అనుకరిస్తూ విద్యాబోధన సాగించినప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కె.సీతారామారావు అన్నారు. నాంపల్లి పబ్లిక్‌గార్డెన్ ప్రాంగణంలోని తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం 37వ స్నాతకోత్సవం మంగళవారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఆచార్య సీతారామారావు హాజరై డిగ్రీ, డిప్లొమా పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్‌లను అందజేశారు. ఇగ్నో హైదరాబాద్ కేంద్రం డైరక్టర్ డాక్టర్ బి. రాజగోపాల్ ప్రాంతీయ కేంద్రం గత సంవత్సరం సాధించిన ప్రగతిని వివరించారు. విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు డాక్టర్ కె.రమేశ్, డాక్టర్ పి.ఎం.సౌజన్య, డాక్టర్ రాజు బోళ్ల, డి.వి. రమణ తదితరులు పాల్గొన్నారు.

అస్సాం సీఎంకు ఘన సన్మానం

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని అస్సాం సీఎం హేమంత బిశ్వశర్మ అన్నారు. విజయ సంకల్ప యాత్ర ప్రారంభోత్సవం సందర్భంగా నగరానికి విచ్చేసిన అస్సాం సీఎం హేమంత బిశ్వశర్మను వందే గోమాతరం జాతీయ అధ్యక్షుడు పెరిక సురేశ్ ఆధ్వర్యంలో మార్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్, బీజేపీ ప్రధానకార్యదర్శి ప్రదీప్‌రావు తదితరులు పాల్గొన్నారు.

– కాచిగూడ, ఫిబ్రవరి 20

గౌలిపుర డివిజన్ పటేల్ నగర్‌లో చేపట్టనున్న సీవరేజీ పైపులైన్ పనులను సోమవారం కార్పొరేటర్ అలె భాగ్యలక్ష్మి ప్రారంభించారు. జలమండలి మంజూరు చేసిన రూ.2.50లక్షలతో ఈ పనులను ప్రారంభించినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీనివాస్, సర్వేశ్‌కుమార్, సునీల్ కుమార్, విశాల్, అనిల్‌సింగ్, ఈ. సుమన్ ముదిరాజ్, జి. రఘుకాంత్, కె. రాజ్‌కుమార్, బాబా, రాజుచారి తదితరులు పాల్గొన్నారు. – చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 20

విశాఖపట్నంలో జరిగిన షోటోకాన్, నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్–2024 పోటీల్లో రాంనగర్‌కు చెందిన టీవీకే త్వైకాండో అకాడ మీ విద్యార్థులు సత్తాచాటారు. మొత్తం 15 మంది విద్యార్థులు కరాటే పోటీలలో బంగారు, వెండి పతకాలు సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను సోమవారం అకాడమీ సీనియర్ మాస్టర్ టీ వేణుకుమార్ అభినందించారు.

– ముషీరాబాద్, ఫిబ్రవరి 20

'మాదిగల జోడో యాత్ర' పోస్టర్ ఆవిష్కరణ

రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్‌లు, 2 లోక్‌సభ సీట్లు కేటాయించాలని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ 21న చేపట్టే 'మాదిగల జోడో యాత్ర' పోస్టర్‌ను ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవితో కలిసి ఆయన ఆవిష్కరించారు. – కవాడిగూడ, ఫిబ్రవరి 20

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నూతన కార్యవర్గం

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 20 : తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నూతన కార్యవర్గం కొలువుదీరింది. మంగళవారం టీజీఓ సంఘం ఎన్నికలను రిటర్నింగ్ అధికారి డిప్యూటీ కలెక్టర్ ఎన్. రవి, వాణిజ్య పన్నుల కమిషనర్ సంపత్‌కుమార్ నిర్వహించారు. జీఏడీ ఆదేశాల మేరకు ఈ నెల 15వ తేదిన ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ తక్కువ సమయంలోనే నిర్వహించినందుకు రాష్ట్ర కార్యవర్గం అధికారులకు ధన్యవాదాలు తెలిపింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఏలూరు శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శిగా ఏనుగుల సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షుడుగా బి.శ్యామ్, ఉపాధ్యక్షుడుగా ఎ.జగన్‌మోహన్‌రావు, కోశాధికారిగా ఎం.ఉపేందర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా పరమేశ్వర్‌రెడ్డి, మహిళా ప్రతినిధిగా జి. దీపా రెడ్డి, కార్యనిర్వాహణ కార్యదర్శిగా మాచర్ల రామకృష్ణాగౌడ్, కార్యనిర్వాహక సభ్యుడు పంతంగి యాదగిరిగౌడ్, సలహాదారులుగా టి.రవీందర్‌రావు, జి.పురుషోత్తం రెడ్డి, వాంకుడోత్ సురేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

పార్శీ వీరుల క్రికెట్ ప్రస్థానం..

శ్రీకరణ్ బీచరాజు డాక్యుమెంటరీపై అభినందనలు వెల్లువ..

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి20: క్రికెట్ పట్ల పార్శీలకు ఉన్న అంకితభావం.. పార్శీ వీరుల క్రికెట్ ప్రస్థానంపై నగరానికి చెందిన శ్రీకరణ్ బీచరాజు దర్శకత్వంలో రూపొందిన డాక్యుమెంటరీపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ముంబైలోని జేవియర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కమ్యునికేషన్స్ సౌజన్యంతో రూపొందించిన 'ఫోర్ ఆన్ ఎలెవెన్' (ది ఫేడింగ్ గ్లోరీ ఆఫ్ పార్శీ) డాక్యుమెంటరీని ఆదివారం నగరంలోని అన్నపూర్ణ స్టూడియోలో ప్రదర్శించారు. అలనాటి క్రికెట్‌లో ప్రసిద్ధి పొందిన పార్శీ క్రికెటర్లు ఫరూఖ్ ఇంజినీర్, నారీ కాంట్రాక్టర్, పాలీ ఉమ్రిగర్, రూసీ సూర్తిల క్రికెట్ స్ఫూర్తి.. అప్పట్లోనే మహిళా క్రికెట్‌లో పేరుతెచ్చుకున్న పార్శీ మహిళా క్రికెటర్ డయానా ఎడుల్జీ నేటి తరానికి ఆదర్శమని ఈ డాక్యుమెంటరీని వీక్షించిన ప్రముఖులు దాసోజ్ శ్రవణ్, కర్నె ప్రభాకర్, మద్దిపాటి శ్రీనివాస్, క్రికెట్ వ్యాఖ్యాత వెంకటేశ్, తదితరులు పేర్కొన్నారు. ముంబై పార్శీ జింఖానా క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కొడా డాడ్ ఇంటర్వ్యూతో పాటు నాటి ప్రముఖ దిగ్గజ క్రికెటర్ల ఇంటర్వ్యూలతో సంహిత స్టోరీ టెల్లర్స్ బ్యానర్‌పై శ్రీకరణ్ నిర్మించిన ఈ డాక్యుమెంటరీకి నిర్వాన్ ఆత్రేయ, కరీనా డల్మార్‌లు సంగీతం అందించగా రాహుల్ అల్లం శబ్ద సహకారాన్ని అందించారు.

బీజేపీ వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర

అంబర్‌పేట, ఫిబ్రవరి20 : వికసిత భారత్ బీజేపీ సంకల్పమని ఆ పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్. గౌతంరావు అన్నారు. నల్లకుంట డివిజన్‌లోని గోల్నాక మార్కెట్, ఖార్ఖానాగల్లీ, న్యూ నల్లకుంట, బ్రాహ్మణ హాస్టల్ లేన్, మేధా స్కూల్ వద్ద ప్రధాని నరేంద్రమోదీ సంకల్పించిన వికసిత భారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందు లో కార్పొరేటర్ వై.అమృత, గౌతంరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆధార్ కార్డుల అప్‌డేట్, ముద్ర లోన్, ఉచిత వైద్యం, జన్‌ధన్ యోజన, ఉజ్వల గ్యాస్ పథకాలను ప్రవేశపెట్టి సామాన్యులకు అందించే విధంగా కార్యక్రమాలను చేపట్టారు.

అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 20 : అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్. వీరయ్య డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర భూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. 2016 లో చేసిన సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా 30 లక్షల కుటుంబాలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేవని గత ప్రభుత్వం ప్రకటించిందన్నారు. 2023 శాసనభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్న ప్రకారం ఇంటి స్థలం లేని వారికి స్థలంతో పాటు రూ.5 లక్షలు ప్రకటించాలని తెలిపారు. ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర నాయకుడు టి.సాగర్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో రాష్ట్ర నాయకుడు జి.నాగయ్య, మల్లు లక్ష్మి, డి.జి. నర్సింహారావు, ఎం.డి. బ్బాస్, ఆర్. వెంకట్రాములు, భూపాల్ టి. స్కైలాబ్ బాబు, పి.ఆశయ్య పాల్గొన్నారు.

ఫేక్ అడ్రస్ ప్రూఫ్‌తో మోసం.. వ్యక్తుల అరెస్ట్

చిక్కడపల్లి, ఫిబ్రవరి20 : నకిలీ ధ్రువపత్రాలతో మోసాలాకు పాల్పడుతున్న ఇద్దరిపై చిక్కడపల్లి పోలీసుల కేసు నమోదు చేశారు. ఒకరిని మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. చిక్కడపల్లి సీఐ సీతయ్య తెలిపిన ప్రకారం.. మహ్మద్ అబ్దుల్ షోయబ్, మహ్మద్ సల్మాన్ అలీ(సల్మాన్) ఇద్దరూ కలిసి జూమ్ కార్‌యాప్‌లో ఫేక్ అడ్రస్‌ప్రూఫ్ అప్లోడ్ చేసి నమ్మించి కారు బుక్ చేసుకున్నారు. కారును సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుని కారు జీపీఎస్‌ను తొలగించి ఓనరకు ఇవ్వకుండా సొంత ప్రయోజనాలకు వాడుకోవడంతో పాటు ఇతరులకు అద్దెకిస్తూ డబ్బులు సంపాదిస్తున్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసి ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

స్నూకర్ పార్లర్‌పై దాడి.. 15 మందిపై కేసు

మెహిదీపట్నం ఫిబ్రవరి 20 : సమయపాలన లేకుండా కొనసాగుతున్న స్నూకర్ పార్లర్‌పై మంగళవారం తెల్లవారుజామున దక్షిణ, పశ్చిమ మండలం అదనపు డీసీపీ అష్వాక్ అహ్మద్ దాడి చేసి 15 మందిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా స్నూకర్ పార్లర్‌లో బిలియర్డ్స్ ఆడుతున్న యువకులపై అదనపు డీసీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ఇంత రాత్రి ఎలా ఆడుతున్నారు? మీ తల్లిదండ్రులకు మీ గురించి పట్టదా? అని మందలించారు. మంగళవారం వీరందరిపై హుమాయూన్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

ప్రజల కోసం చేపడుతున్న అభివృద్ధి పనులలో నాణ్యతను పాటించాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. మంగళవారం కార్వాన్ నియోజకవర్గంలోని టోలిచౌకి, లంగర్‌హౌస్ డివిజన్‌లలో చేపట్టిన ఎన్‌పీ 3 పైప్‌లైన్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ డిప్యూటీ ఈఈ రామకృష్ణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.

– మెహిదీపట్నం ఫిబ్రవరి 20

జాంబాగ్ సమస్యలను పరిష్కరించాలి

అబిడ్స్, ఫిబ్రవరి 20 : జాంబాగ్ డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్ వివరించారు. డివిజన్‌లోని పలు ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేసేందుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కౌన్సిల్‌లో మాట్లాడేందుకు అవకాశం కల్పించిన మేయర్ గద్వాల విజయలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు.

అనిల్‌కుమార్ యాదవ్‌కు సన్మానం

రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన ఎం.అనిల్‌కుమార్‌యాదవ్‌ను మంగళవారం ఆయన నివాసంలో తెలంగాణ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ జేఏసీ చైర్మన్ గోల్కొండ సతీశ్, అదనపు సెక్రటరీ జనరల్ పల్లె పాటి నరేశ్ లు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ.. రద్దైన వీఆర్‌వోలను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకునే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లాలని కోరారు. – సుల్తాన్‌బజార్

రాజ్యాంగ రక్షణకు విద్యార్థులు ఉద్యమించాలి

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న న్యాయవాది అబీబ్‌హుస్సేన్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 20: దేశంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని పాలకులు రాజ్యాంగం కల్పించిన హక్కులపై దాడి చేస్తున్నారని, రాజ్యాంగ పరిరక్షణకు విద్యార్థులు ఉద్యమించాలని పలువురు వక్తలు అన్నారు. ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో న్యాయ విద్యార్థులకు సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు హైకోర్టు న్యాయవాది అబీబ్ హుస్సేన్, ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పార్థసారథి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. న్యాయ విద్యార్థులు సామాజిక స్పృహ కలిగి ఉండాలని, న్యాయవిద్య సమాజంలో అన్ని వివక్షతలను రూపుమాపేందుకు ఉపయోగిచాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకురాలు రమ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర జిల్లా కార్యదర్శి కె.అశోక్‌రెడ్డి, స్టాలిన్, సుష్మ, సహన, నందిన, శ్యామ్, హరిప్రియ, ప్రవళిక, అనిల్, ఎస్.కె. సద్దాం, అచ్యుత్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురు దొంగలకు జరిమానా

కాచిగూడ, ఫిబ్రవరి 20: రైల్వేస్టేషన్లను ఎంచుకొని దొంగతనాలకు పాల్పడుతున్న ఆరుగురు దొంగలకు రైల్వే కోర్టు మెజిస్ట్రేట్ గౌస్‌పాష ఒక్కొక్కరికీ రూ.5 వేల జరిమానా విధించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. విద్యానగర్‌కు చెందిన సయ్యద్ మాజీద్(25), మహ్మద్ అవేస్(23),మనీ కార్తీక్(19), మహ్మద్ అబ్బు(19), షాహెహేద్ అహ్మద్(19), ఆసీఫ్‌నగర్‌కు చెందిన షేక్ అప్రోజ్(20) లు 2018 జనవరి లో విద్యానగర్ రైల్వేస్టేషన్ సమీపంలో రాజశేఖర్ అనే వ్యక్తి మూత్ర విసర్జన చేస్తుండగా బెదిరించి 6.5 గ్రాముల బంగారు చైన్, ఖరీదైన ఫోన్, ఏటీఎం కార్డును తీసుకొని పారిపోయారు. వెంటనే బాధితుడు కాచిగూడ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రైల్వే పోలీసులు ఆరుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మంగళవారం పీపీ జి. రోజారాణి ఆ యువకులను రైల్వే కోర్టులో హాజరుపరచగా బోయిగూడ రైల్వే 2 ఎంఎం కోర్టు మెజిస్ట్రేట్ గౌస్‌పాష ఒక్కొక్కరికీ రూ.5 వేల జరిమానా విధించినట్లు కాచిగూడ రైల్వే కోర్టు హెడ్‌కానిస్టేబుల్ శ్రీరామ్‌రెడ్డి తెలిపారు.

మాసాబ్‌ట్యాంక్‌లో అగ్నిప్రమాదం

మెహిదీపట్నం ఫిబ్రవరి 20: మాసాబ్ ట్యాంక్‌లో సోమవారం రాత్రి 11గంటలకు అగ్నిప్రమాదం చోటు చేసుకున్నది. సమాచారం అందుకున్న దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఆసిఫ్‌నగర్ ఏసీపీ కిషన్ సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేయించారు. విషయం తెలుసుకున్న నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అక్కడికి చేరుకుని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఖాళీ స్థలంలో ఉన్న చెత్త అంటుకుని ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు.

డబ్బులు ఇవ్వాలని బెదిరించిన కిలాడీ లేడీ రిమాండ్

కిలాడీ లేడీ సాదియానహిమాసుల్తానా

కాచిగూడ,ఫిబ్రవరి 20: డబ్బులు ఇవ్వాలని హాస్టల్ యాజమానిని బెదిరించిన కిలాడీ లేడీని కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ రామలక్ష్మణరాజు తెలిపిన వివరాల ప్రకారం.. సుర్యాపేటకు చెందిన సయ్యద్ హమీద్దీన్ కుమార్తె సాదియా నహిమా సుల్తానా మోసాలకు పాల్పడుతూ సైదాబాద్‌లో నివాసముంటున్నది. గత నెల 28వ తేదీ రాత్రి 10.30 గంటలకు సుల్తానా బర్కత్‌పురలోని అన్నపూర్ణ ఉమెన్ హాస్టల్‌లో రూ.6 వేలకు రూమ్‌ను అద్దెకు తీసుకుంది. హాస్టల్ యాజమాని ఆధార్ కార్డు ఇవ్వమని అడుగగా మరుసటి రోజు ఇస్తానని చెప్పింది. ఇటీవల సుల్తానా నగరంలోని పలు పోలీస్‌స్టేషన్‌లలో కేసుల్లో సంబంధం ఉన్నట్లు పలు మాధ్యమాలు...వాట్సాప్ గ్రూప్‌లలో చెక్కర్లు కొడుతుండడం యాజమాని గమనించాడు. పదిహేను రోజులైన ఆధార్‌కార్డు ఇవ్వకపోవడంతో ఆధార్‌కార్డు కావాలని ఆమెను నిలదీశాడు. దీంతో సుల్తానా రూ.70 వేల ఇస్తే రూమ్ ఖాళీ చేస్తా.. లేకపోతే తన బట్టలు చింపేశాడని, తను అడ్వకేట్‌నని నీ మీద కేసు పెడతానని బెదిరించింది. మంగళవారం సుల్తానా యాజమానిపై డబ్బులు తీసుకుని బెదిరిస్తున్నాడని ఫిర్యాదు చేసింది. దీంతో హాస్టల్ యాజమాని శ్యామ్ రావు సుల్తానాపై ఫిర్యాదు చేశాడు. నగరంలోని పలు పోలీస్‌స్టేషన్లలో సాధియా నహిమా సుల్తానాపై 16 కేసులు నమోదు అయినట్లు ఎస్సై పి. రవికుమార్ తెలిపారు. శ్యామ్ రావు ఫిర్యాదు మేరకు మంగళవారం సుల్తానాను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్‌గా రవి

ముషీరాబాద్, ఫిబ్రవరి 20: ముషీరాబాద్ పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపటిన ఎన్. రవిని మంగళవారం ముషీరాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నేతలు సయ్యద్ అస్లాం, కొండా శ్రీధర్‌రెడ్డి, శ్రీధర్‌చారి, ముచ్చకుర్తి ప్రభాకర్, వెంకట్‌రామ్‌రెడ్డి, శంకర్ ముదిరాజ్ సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

గాంధీనగర్ ఎస్‌హెచ్‌ఓగా డి.రాజు

కవాడిగూడ, ఫిబ్రవరి 20 : గాంధీనగర్ ఇన్‌స్పెక్టర్‌గా డి. రాజు మంగళవారం బాధ్యతలను చేపట్టారు. మహబూబ్‌నగర్ జిల్లా ఆలంపూర్ పరిధిలో విధులు నిర్వహించిన ఇన్‌స్పెక్టర్ డి. రాజు గాంధీనగన్ ఎస్‌హెచ్ ఓగా బాధ్యతలను చేపట్టినట్లు తెలిపారు. గాంధీనగర్ పరిధిలో శాంతిభద్రల పరిరక్షణకు కృషి చేస్తానని రాజు తెలిపారు.

డిప్యూటీ కమిషనర్ పర్యటన

లంగర్‌హౌస్ డివిజన్ అంబేద్కర్‌నగర్‌లో జీహెచ్ఎంసీ సర్కిల్ 13 డిప్యూటీ కమిషనర్ శశిరేఖ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంఐఎం నాయకులు మాతంగి రమేశ్ సమస్యలను డిప్యూటీ కమిషనర్ శశిరేఖకు వివరించారు. దీనికి స్పందించిన డీసీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

– మెహిదీపట్నం ఫిబ్రవరి 20

22